






HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 26 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## మత్తు పదార్థాల పునరావాస

### కేంద్రంలో రోగి హత్య

మియాపూర్, సెప్టెంబర్ 25:మత్తుకు బానిసలై పునరావాస కేంద్రంలో చికిత్స పొందుతున్న ఓ రోగిని అదే కేంద్రంలో చికిత్స పొందుతున్న సహచరులే దారుణంగా హత్య చేశారు. చిన్నచిన్న తగాదాలతో ఆగ్రహం పెంచుకుని విచక్షణారహితంగా కొట్టి చంపారు. మియాపూర్ సీఐ శివప్రసాద్ గురువారం తెలిపిన ప్రకారం%ొ% ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన సందీప్(39) డ్రగ్స్‌కు అలవాటుపడ్డాడు. అతడిని మత్తు బానిస నుంచి విముక్తుడిని చేసేందుకు కుటుంబసభ్యులు మియాపూర్ ఠాణా పరిధిలోని నాగార్జున ఎన్‌క్లేవ్‌లోని ఓ భవనంలో కొనసాగుతున్న రఫా పునరావాస కేంద్రంలో 8నెలల కిందట చేర్పించారు. అప్పటి నుంచి సందీప్ అక్కడే చికిత్స పొందుతున్నాడు. కాగా, మత్తు పదార్థాల బారినపడి ఇదే కేంద్రంలో నల్గొండకు చెందిన ఆదిల్, బార్కస్‌కు చెందిన సులేమాన్ సైతం నెలరోజులుగా చికిత్స పొందుతూ సందీప్ గదిలోనే ఉంటున్నారు. బుధవారం రాత్రి ముగ్గురి మధ్య గొడవ చోటు చేసుకున్నది. దీంతో తరచూ తమతో సందీప్ గొడవపడుతుండటం పట్ల ఆగ్రహం పెంచుకున్న ఆదిల్, సులేమాన్ అదే భవనంలోని కిచెన్ సమీపంలోకి తీసుకెళ్లి అక్కడ ఉన్న కట్టెతోపాటు నీల్ కట్టర్‌తో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. తీవ్ర గాయాలతో సందీప్ ఘటనా స్థలంలోనే మృతి చెందాడు.




## సీల్డ్ కవర్లలో రిజర్వేషన్లు భద్రం

## మరో రెండు రోజుల్లో ప్రకటనకు అవకాశం

## జిల్లాలో 260 సర్పంచ్, 2268 వార్డు సభ్యులు

## 12 ఎంపీపీ, జడ్పీటీసీ, 123 ఎంపీటీసీ స్థానాలు

**స్థానిక ఎన్నికల ప్రక్రియ వేగవంతంగా ముందుకు సాగుతోంది. ఇప్పటికే సర్పంచ్, వార్డు సభ్యులు, పరిషత్‌ల ఓటర్ల తుది జాబితాలు వెల్లడించారు. ఇదే క్రమంలో స్థానిక ఎన్నికల్లో కీలక ఘట్టమైన రిజర్వేషన్ల ప్రక్రియ మూడు రోజులుగా కలెక్టర్ నేతృత్వంలో అత్యంత గోప్యంగా కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. బుధవారం ఉదయం మిగిలిన వార్డుల రిజర్వేషన్లు కూడా పూర్తిచేసి సీల్డ్ కవర్లో భద్రపరిచి ఉంచారు. ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఆయా కులాల నిష్పత్తి ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టారు. 2024 సంవత్సరంలో చేపట్టిన కులగణన ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లు, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థలు రిజర్వేషన్లు కల్పిస్తున్నారు.**

**కరీంనగర్, (క్రైమ్ మిర్రర్):** స్థానిక సంస్థల రిజర్వేషన్ల ప్రక్రియపై రాజన్న సిరిసిల్ల జిల్లాలో అధికార యంత్రాంగం పూర్తిచేస్తున్న క్రమంలో వివిధ పార్టీల నాయకులు ఆశావహులు ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్ రిజర్వేషన్లు ఎలా వచ్చాయనే దానిపై ఆరా తీస్తున్నారు. అధికారికంగా ప్రకటించే వరకు గోప్యంగా ఉంచాలని ఎవరైనా రిజర్వేషన్లు లీక్ చేస్తే కఠిన చర్యలు తప్పవనే సంకేతాలు ప్రభుత్వం అధికారులకు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలో అత్యంత గోప్యంగా రిజర్వేషన్ల ప్రక్రియను చూస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 జడ్పీటీసీలు, ఎంపీపీలు, 123 ఎంపీటీసీలు, 260 సర్పంచులు, 2268 వార్డు సభ్యుల స్థానాలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి 2019 రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకొని తాజా లెక్కల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేశారు. వంద శాతం ఎస్టీలు ఉన్న గ్రామాలు మళ్లీ వారికే రిజర్వేషన్లు చేసినట్లుగా తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వెళుతున్నట్లుగా ప్రభుత్వ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాయడం అదే క్రమంలో దసరాలోపే షెడ్యూల్ విడుదలకు అవకాశం ఉండడంతో రిజర్వేషన్లపై ఆశావహులు

## ఎస్సార్‌నగర్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మంటలు

హైదరాబాద్: హైదరాబాద్ఎస్ఆర్ నగర్‌లో ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో అగ్నిప్రమాదం జరిగింది. అర్ధరాత్రి సమయంలో ఎస్ఆర్ నగర్ చౌరస్తాలోని ఉమేష్ చంద్ర విగ్రహం వద్ద మియాపూర్ నుంచి విజయవాడ వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ రోడ్డుపై బస్సును ఆపేసి ప్రయాణికులను దింపేశారు. క్రమంగా మంటలు వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమయ్యింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజిన్లతో మంటలను ఆర్పివేశారు. బస్సులోని ఏసీ విభాగం నుంచి మంటలు రావడంతో ప్రమాదం జరిగిందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంతో కూకట్‌పల్లి, పంజాగుట్ట మధ్య భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎస్ఆర్ నగర్ మెట్రో స్టేషన్ మొత్తం పొగతో నిండిపోయింది.



## స్వచ్ఛతలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలి : పారిజాత నరసింహారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మల్లాపూర్ లో ఆర్సిఐ, డిఆర్డిఓ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతహి సేవ 2025 కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రం చేసి సిబ్బందితో పాటు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశం స్వచ్ఛత వైపు అడుగులు వేయాలంటే ముందు వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు దీనికి సహకరించాలని కోరారు. సానిటేషన్ సిబ్బంది మరియు ప్రజల సహకారంతో స్వచ్ఛత వైపు అడుగులు పడడమే కాకుండా గతంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కి స్వచ్ఛత అవార్డు కూడా రావడం జరిగిందని అన్నారు. అధికారులు, ప్రజలు దీనిని ఇలాగే కొనసాగిస్తూ ఇంకా ఎన్నో అవార్డులు సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఆర్సిఐ, డిఆర్డిఓ అధికారులు అచ్యుతరామయ్య, వికె రాజు, ప్రభాకర్, ధనేంద్ర త్రిపాఠి, తిరుమల్ రావు, సనాతన్ కుమార్, రవీందర్, ప్రభాత్ కుమార్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఏఎంసీ కృపాకర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, వార్డు ఆఫీసర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశావహుల్లో ఉత్కంఠ

టెన్షన్ మొదలైంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియామక పదవులు దక్కకుండానే రెండేళ్లు గడిచిపోయింది. ఈక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కలిసి వస్తే పదవులు దక్కుతాయని ఆశతో ఉన్నారు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల బరిలో దిగి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి కసరత్తు ప్రారంభించారు. రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయనే ఉత్కంఠ మాత్రం జిల్లావ్యాప్తంగా మొదలైంది. 2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా, 252 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీసీలకు 56 స్థానాలు, ఎస్సీలకు 51, ఎస్టీలకు 30, జనరల్ స్థానాలు 115 రిజర్వ్ చేశారు. జిల్లాలో 12 జడ్పీటీసీలు, 123 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 12 జడ్పీటీసీ స్థానాల్లో ఆరు జనరల్ స్థానాలు, బీసీలు రెండు, ఎస్సీలు మూడు, ఎస్టీలు ఒకటి రిజర్వ్ చేశారు. 123 ఎంపీటీసీ స్థానాల్లో జనరల్ స్థానాలు 64, బీసీలకు 25, ఎస్టీలకు 6, ఎస్సీలకు 28 స్థానాలు రిజర్వ్ చేశారు. ఇప్పటికే ప్రకటించిన ఓటరు జాబితా ప్రకారం రాజన్న సిరిపిల్ల జిల్లాలో ఓటర్లు 3 లక్షల 53 వేల 351 మంది ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి మైనార్టీ శాఖ మంత్రి లక్ష్మణ్ కి దూదేకుల సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు

శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారం%-%పౌరాణిక నేపథ్యం, పూజా ఫలం

?శరన్నవరాత్రులలో ఆరవ రోజు శక్తి స్వరూపిణి అయిన దుర్గాదేవిని శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారంలో అత్యంత వైభవంగా కొలుస్తారు. గురువారం అమ్మవారిని సకల సంపదలు, సౌభాగ్యాలను ప్రసాదించే తల్లిగా ఆరాధిస్తారు. ఈ అలంకారం అత్యంత విశేషమైనది మరియు భక్తులకు ఐశ్వర్యాన్ని, శ్రేయస్సును కలిగిస్తుంది.



**పౌరాణిక నేపథ్యం (త్రిశక్తి స్వరూపం):**

మహాలక్ష్మి దేవి మహాకాళి, మహా సరస్వతితో కూడిన త్రిశక్తి స్వరూపంలో మధ్య శక్తిగా ప్రసిద్ధి చెందింది. ఈమె అమిత పరాక్రమంతో మహిషుడనే రాక్షసుడిని సంహరించడంలో కీలక పాత్ర పోషించి, మహిషాసుర మర్దినిగా పూజలందుకుంది. ఈ రూపం కేవలం ధనానికి మాత్రమే కాక, అష్టలక్ష్ములైన ఆదిలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి, వీరలక్ష్మి (ధైర్యం), విజయలక్ష్మి, విద్యాలక్ష్మి అనుగ్రహాన్ని కూడా ఏకకాలంలో అందిస్తుంది.

**మహాలక్ష్మీ అలంకారం విశేషాలు:**

అమ్మవారు చతుర్భుజాలతో, పద్మాసనంపై కూర్చుని, రెండు చేతులలో కమలాలను ధరించి, ఒక హస్తంలో అభయ ముద్ర, మరొక హస్తంతో భక్తులపై కనకధారను కురిపిస్తున్నట్లు దర్శనమిస్తారు. ఇరువైపులా గజరాజులు ఆమెను అభిషేకిస్తున్నట్లుగా కనిపిస్తారు. అమ్మవారికి ఈ రోజు గులాబీ (లేదా ముదురు గులాబీ) రంగు వస్త్రాలను అలంకరించడం శుభప్రదం. క్షీరాన్నం (పాయసం), బెల్లంతో చేసిన వంటకాలు, లేదా పూర్ణం బూరెలు అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు.

**పూజా విధానం మరియు ఫలితం:**

మహాలక్ష్మి అవతారంలో అమ్మవారిని ఆరాధించడం వలన భక్తులకు సకల సంపదలు, అష్టైశ్వర్యాలు లభిస్తాయి. ముఖ్యంగా లక్ష్మీ అష్టోత్తర శతనామావళి, శ్రీసూక్తం, కనకధారా స్తోత్రాలను పఠించడం ద్వారా ఆర్థిక సమస్యలు తొలగి, ఋణ బాధలు దూరం అవుతాయి. షోడశోపచార పూజ చేయడం వల్ల గృహంలో సుఖ, శాంతులు, ఐశ్వర్య స్థిరత్వం కలుగుతాయి.

**సందేశం........**

ఈ రూపంలో అమ్మవారిని పూజించడం అంటే కేవలం ధనాన్ని కోరుకోవడం కాదు. శుచి, శుభ్రత, సదాచారం ఉన్న చోటనే లక్ష్మీదేవి కొలువై ఉంటుందని, కాబట్టి భౌతికంగా, మానసికంగా శుభ లక్షణాలను పెంచుకోవాలని ఈ రోజు స్ఫూర్తినిస్తుంది. అమ్మవారిని ఈ రూపంలో దర్శించుకుంటే దారిద్ర్యం నశించి, సర్వ మంగళ మాంగల్యాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

రచన..

డా. శివ సుబ్రహ్మణ్యం (శివాజీ)

ఎం.ఏ (Sanskrit, Telugu, English)., Ph.D in Sanskrit

%ఫౌండర్ %ఁ% ఛైర్మన్,

భారతి సేవా ట్రస్ట్ హైదరాబాద్ తెలంగాణ.

## దేవరకొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు...

**బాలుర జూనియర్ కళాశాల లో సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభం..**

**బతుకమ్మ సంబరాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే...**

**దేవరకొండ టౌన్ సెప్టెంబర్ 25 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** తేది. 26-09-2025 శుక్రవారం రోజున సాయంత్రం 5.00 గంటలకు స్థానిక బాలుర జూనియర్ కాలేజీ ఆవరణలో మునిసిపల్ దేవరకొండ వారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు దేవరకొండ మున్సిపాలిటీ కమిషనర్ వై సుదర్శన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.. ఇట్టి కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలునాయక్ పాల్గొంటారని అన్నారు కావున ఇట్టి కార్యక్రమములో దేవరకొండ పట్టణంలోని మహిళా మణులందరూ అలాగే మెప్మా, అంగన్వాడీ, ఆశావర్కర్లు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, పట్టణంలోని మహిళలు, చిన్నారులు , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరనైనది...







## అబ్బనగోని ముకేశ్ యాదవ్ మృతదేహానికి నివాళులర్పించి ఆర్థిక సహాయం అందజేసిన

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అబ్బన గోని ముకేశ్ యాదవ్ మృతి చెందాడు. వారి మరణవార్త తెలుసుకొని... వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ.. నారాయణపురం గ్రామంలో వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ....కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు -చలమల్ల కృష్ణారెడ్డి ఈ కార్యక్రమం లో రాస మల్ల యాదయ్య, చిలువేరు నరసింహ, అందె నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.ద

## ఎంఎల్ఏ కు వినతిపత్రం అందజేత



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ఉపాధి హామీ సిబ్బంది యొక్క గౌరవ వేతనాలు గత రెండు నెలల నుండి రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ,వెంటనే జీతాలు వచ్చేలా చూడాలని కోరుతూ మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు . ప్రభుత్వంతో మాట్లాడి మీ యొక్క సమస్యను త్వరలో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మల్లేష్ ఇన్చార్జి ఎపిఓ ఇండ్ల నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు నవనీత ,అలివేలు తదితరులు పాల్గొన్నారు.

### గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల పరిధిలోని పులిపల్పుల గ్రామానికి చెందిన చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ధోటి నారాయణ నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణ కుటుంబసభ్యులు శాలువాతో సన్మానించారు.డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఆధార్ సవరణకు ప్రత్యేక క్యాంప్


**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్, సెప్టెంబర్ 24 ( ప్రతినిధి):** విద్యార్థుల ఆధార్ వివరాల్లో ఉన్న పొరపాట్లు భవిష్యత్‌లో విద్యాసంబంధిత కార్యకలాపాల్లో ఇబ్బందులకు దారి తీయవచ్చున్న పాఠశాలల అభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకుని, పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు ప్రత్యేక ఆధార్ సవరణ మరియు అప్‌డేట్ క్యాంప్ నిర్వహించనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ క్యాంప్ సెప్టెంబర్ 25 నుండి 27 వరకు ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు క్యాంప్‌కు హాజరై, తమ ఆధార్ కార్డులో ఉన్న తప్పులను అధికారికంగా సరిదిద్దుకోవచ్చు. పేరు, పుట్టిన తేదీ, చిరునామా, లింగం వంటి కీలకమైన వివరాల్లో పొరపాట్లు ఉంటే, విద్యార్థుల ఆధారిత ప్రామాణికతపై అనేక సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. స్కాలర్‌షిప్‌లు, ప్రవేశాలు, పరీక్ష రిజిస్ట్రేషన్లు వంటి అనేక ప్రక్రియల్లో ఆధార్ తప్పుల వల్ల జాప్యం లేదా నిరాకరణలు చోటుచేసుకునే అవకాశం ఉండటంతో, ఈ సవరణ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు యాజమాన్యం పేర్కొంది.

**తీసుకురవలసిన పత్రాలు:**

ఒరిజినల్ ఆధార్ కార్డు

పుట్టిన తేదీ రుజువు పత్రం (బర్త్ సర్టిఫికెట్ / బోనాఫైడ్)

చిరునామా రుజువు (రేషన్ కార్డు, విద్యుత్ బిల్, బ్యాంక్ స్టేట్‌మెంట్ మొదలైనవి) తల్లిదండ్రుల ఆధార్ కార్డు (అవసరమైన




సందర్భాలలో) పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "అధార్ డేటాలో ఉన్న చిన్న తప్పులు కూడా విద్యార్థుల భవిష్యత్తుకు అవరోధంగా మారే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, అవసరమైన సవరణలు ఇప్పుడే పూర్తి చేసుకోవాలి" అని సూచించారు.దఈ క్యాంప్‌ద్వారా విద్యార్థుల డేటా ఖచ్చితత్వం పెరగడమే కాక, భవిష్యత్తు విద్యా అవకాశాల్లో సమర్థవంతంగా పాల్గొనటానికి దోహదపడుతుంది.

# శిలాఫలకం ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి : మందుల సత్యం

### ఎస్సై కి పిర్యాదు చేసిన బి ఆర్ ఎస్ నేతలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో సిసి రోడ్డు నిర్మాణాలు పూర్తి చేసి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకున్న శిలాఫలకాలను ధ్వంసం చేయడంపై మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం మండిపడ్డారు.. మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో శిలాఫలకాలు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మునుగోడు పోలీస్ స్టేషన్లో ఎస్సై ఇరుగు రవికుమార్ కు ఫిర్యాదు చేశారు..అబివృద్ధి చేసిన పనుల శిలాఫలకాలు ధ్వంసం చేయడం హేయమైన చర్యగా అని,సత్వరమే విచారణ జరిపి , కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ ఎంపిటిసి పోలగొండ్ సైదులు గౌడ్, కొరటికల్ మాజీ ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు అయితగోని శేఖర్, మారగొని అంజయ్య గౌడ్, ఈద శరత్ బాబు,,అయితగోని విజయ్, దోటి కర్ణాకర్,, బేరీ గురుపాదం,పర్వతాలు,నాయకులు పాల్గొన్నారు.

# నేడు చండూరుకు విచ్చేస్తున్న కర్నాటి విద్యాసాగర్

**చండూరు, క్రైమ్ మిర్రర్:** కేవీఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ కర్నాటి విద్యాసాగర్ శుక్రవారం చండూరుకు విచ్చేస్తున్నారు. చండూరు పట్టణంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్ఠితమైన శ్రీరాజరాజేశ్వరి దేవి శరన్నవరాత్రోత్సవముల సందర్భంగా శుక్రవారం అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి అన్న దాత కేవీఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ కర్నాటి విద్యాసాగర్ విచ్చేస్తున్నారు. ఆలయానికి చేరుకొని ముందుగా ఆయన ప్రత్యేక పూజలు చేయనున్నారు. నవరాత్రుల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ ధీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించనున్నారు. నవరాత్రుల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా తగిన ఏర్పాట్లు చేశామని ఉభయ దేవాలయాల కమిటీ ఛైర్మన్ రావిరాల నగేష్, ట్రస్ట్ కమిటీ, మార్కండేయ యువజన సంఘం వారు తెలియజేశారు. కుంకుమార్చనకు మహిళలు పెద్ద ఎత్తున రావాలని కోరారు.





## గట్టుప్పలలో శ్రీ పద్మావతి టెక్స్‌టైల్స్‌ను ప్రారంభించిన కర్నాటి విద్యాసాగర్

**గట్టుప్పల క్రైమ్ మిర్రర్:** గట్టుప్పల మండల కేంద్రంలో శ్రీ పద్మావతి టెక్స్ టైల్స్ నూతన బట్టల షాపును బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకుడు కేవీఎస్ ఫౌండేషన్ అధ్యక్షుడు కర్నాటి విద్యాసాగర్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి టెక్స్ టైల్స్ ప్రొప్రైటర్ మాదగాని పద్మ వెంకటేష్ గౌడ్ మరియు అతిథులుగా గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం,నామపురం మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్, మాజీ సర్పంచ్ పోరిడి ముత్తారెడ్డి,జిల్లా నాయకులు భీమ గాని మల్లేష్ గౌడ్, పగిళ్ల శంకర్, నాయకులు కర్నాటి అబ్బయ్య, మాదగాని గోపాల్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు సామల యాదయ్య, దోర్నాల అమరేందర్, సందీప్, నవీన్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని దేవిగా అమ్మవారు

**108 చీరలతో అలంకరణ**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:**చిట్యాలలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుచున్నాయి. గురువారం 4వ రోజు దుర్గమ్మ శ్రీ కాత్యాయని దేవి గా, ఎరుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనమిచ్చారు. వరి పిండి అప్పాలు, పెసల్లు నైవేద్యంగా సమర్పించారు. అభయ హస్తాలతో... ఖడ్గం చేతపట్టుకుని సింహవాహనంపై అమ్మవారు దర్శనమిస్తోంది. కాత్యాయనీ మాత అలంకారాన్ని దర్శించుకునేవారికి మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. 108 చీరలతో అమ్మవారికి అలంకరణ చేశారు. భవాని భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తి పాటలు పాడుతూ భజన చేశారు. మహిళలు కుంకుమార్చనలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, సహ అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్, భక్తులు పాల్గొన్నారు.





## చిట్ట చివరి పేదవానికి కూడా ప్రభుత్వ ఫలాలు అందజేయడమే దీన్ దయాళ్ అంత్యోదయ

**బీజేపీ జిల్లా కోశాధికారి కాసాల జనార్దన్ రెడ్డి**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** భారతీయ జనతా పార్టీ చండూరు మండల శాఖ అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం మొక్కలు నాటారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కోశాధికారి కాసాల జనార్దన్ రెడ్డి మండలంలోని తాస్కాని గూడెం మరియు గొల్లగూడెం గ్రామాల్లో ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అంత్యోదయ అనే సిద్ధాంతాన్ని తీసుకొచ్చి పేద ప్రజల కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి అని, అట్టడుగున ఉన్న చివరి పేదవానికి కూడా ప్రభుత్వ ఫలాలు అందజేయడం కోసం ప్రతి నాయకుడు కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చిన వ్యక్తి అని కొనియాడారు..కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేస్తుందని తెలిపారు.ఇక్కడున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పేద ప్రజలను పీడిస్తుందని, వారికి ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కళ్ళబొల్లి మాటలు చెప్తూ తాత్సారం చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, మాదగోని నాగార్జున, మండల ప్రధాన



కార్యదర్శి ఆవుల అశోక్ యాదవ్, సీనియర్ నాయకులు ఆవుల వెంకన్న యాదవ్, బూత్ అధ్యక్షులు కటుకూరి రామలింగం, పల్లపు స్వామి, నాయకులు మాదగోని సురేష్, కొండా విఘ్నేష్, ఆవుల కిరణ్, ఆవుల నవీన్, నరాముల సందీప్, నరాముల భూపాల్, గెలగోని గణేష్, హన్మంత్ లక్ష్మణ్, ఆవుల అశోక్,ఆవుల శ్రీకాంత్, రాపోలు సందీప్ తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి : మంత్రి శ్రీధర్ బాబు

**ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక**
**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 300 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**
**మహిళ శిశు సంక్షేమ శాఖ పోషణమాసం కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి, కాటారం:** పేదవాని సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్స్ లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు మంజూరు చేయడం జరిగింది. మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణమాసం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి వారు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. అనంతరం అర్హులైన 300 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బాలింతలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా పోషణ మాసం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, అట్టి జాబితా ను గెజిటెడ్ అధికారులతో విచారణ నిర్వహించి నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. నియోజక వర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ళు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి సంవత్సరం 3500 ఇళ్ళు మంజూరు చేసి నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో ఇల్లు నిర్మాణం చేపట్టని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం



హయాంలో ఒక్క ఇల్లు అందించలేదని తెలిపారు. మంజూరు అయిన ఇళ్లకు 5 లక్షలతో నిర్మాణము జరుగుతుందని, 4 విడతలుగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి సోమ వారం లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మహిళా, శిశు సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేతా, మహాదేవపూర్ సింగిల్ విండో ఛైర్మన్ తిరుపతి రెడ్డి, సీడీపీఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రవికుమార్ కి సన్మానం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో మూడు నెలల క్రితం కెనరా బ్యాంకు నుండి మూడు లక్షల రూపాయలు కోనేటి యాదగిరి డబ్బులు డ్రా చేసి బైక్ డిక్కీలో పెట్టిన డబ్బులను ఇతర రాష్ట్రం నుంచి వచ్చిన దొంగలు దొంగిలించుకుపోయిన దొంగలను చిట్యాల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మామిడి రవికుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు సహకారంతో ఎంతో చాకచక్యంగా ఇతర రాష్ట్రాలకు వెళ్లి ట్రేస్ అవుట్ చేసి దొంగలను పట్టుకొని రెండు లక్షల 95000 రూపాయలు తిరిగి తేవడం జరిగింది. ఇట్టి విషయంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ప్రోత్సాలంతో అందరి సహాయ సహకారాలతో మా డబ్బులు మాకు




అందజేసినందుకు ఇట్టి విషయంలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ సబ్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పల్లపు బుద్ధుడు, ఉయ్యాల లింగయ్య, జనపాల శ్రీను మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అన్నపూర్ణ అవతారంలో దుర్గమ్మ దర్శనం

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 25:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ దుర్గనగర్ కాలనీలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. రోజుకోక అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. మూడోరోజు అన్నపూర్ణ దేవి అవతారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి స్థానికులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భజనలు, కోలాటాలు, బతుకమ్మ ఆటలతో భక్తులు నిత్యం అమ్మవారిని ఆరాధిస్తున్నారు. సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన అమ్మవారిని పూజిస్తే బాధలు ఉండవన్నారు నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, బొక్క గోపాల్ రెడ్డి, నాగ లక్ష్మయ్య, ఎల్. వెంకటరెడ్డి, ఎస్. మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి, బొక్క వెంకటరెడ్డి, బొక్క కృష్ణారెడ్డి, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

- మండల శాఖ అధ్యక్షులు సుర్వి - రాజు గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 25(క్రైమ్ మిర్రర్):** ఏకాత్మ మానవతావాద సిద్ధాంతకర్త,అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వీరాజు గౌడ్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది,తదనంతరం నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవ వేడుకల సందర్భంగా సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయం ముందు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్,జిల్లా నాయకులు నందగిరి జగత్ కుమార్,గొల్లూరి యాదగిరి సాగర్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,మండల ఉపాధ్యక్షులు ఎలిజాల శీను, సుర్వి వెంకటేష్ గౌడ్, కార్యదర్శిలు జక్కర్తి నరసింహ ముదిరాజ్,నర్రి లక్ష్మీనరసింహ, బీజేవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు గౌడ్ల గిరిబాబు గౌడ్,గంజి సునీల్,అంతటి శ్రీనివాస్ గౌడ్,పందుల వెంకటేష్ గౌడ్,దోటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్...

- సీసీ కెమెరాలు నేరగాళ్లను గుర్తించడంతోపాటు, నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగం...
- జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్...

**దేవరకొండ టౌన్ సెప్టెంబర్ 25 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి దేవరకొండ పోలీస్ స్టేషన్ నుండి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ లు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నేరాల నియంత్రణతో పాటు నేరగాళ్లను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసు శాఖకు కీలకంగా ఉపయోగపడు తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతి కెమెరాను అనుసంధానం చేసి భద్రతాపరమైన సమస్యలు తలెత్తినప్పుడు క్షణాల్లో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారన్నారు.దేవరకొండ నియోజకవర్గంలో



గ్రామాలలో మరియు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ , అదనపు ఎస్పీ మౌనిక , ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

- మునుగోడులో కలెక్టర్ ఆకస్మిక పర్యటన
- తహశీల్దార్ కార్యాలయం తనిఖీ

**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ) :** ప్రజావాణి పిర్యాదులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు..మునుగోడులో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించి,భవన నిర్మాణ పనులను తక్షణమే మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈడబ్ల్యు ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు..పాఠశాలకు వెళ్ళే రహదారి,పరిసర ప్రాంతాలను పరిశీలించారు..గురువారం ఆమె మునుగోడు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.భూ భారతి దరఖాస్తులు, భూములకు సంబంధించిన సమస్యలు, దరఖాస్తుల పరిష్కారం, తదితర వివరాలను తహసిల్దార్ నరేష్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే రైతులు, ప్రజల దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,



అదేవిధంగా ప్రజావాణి ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్థలానికి సంబంధించిన అడ్వాన్స్ పొజిషన్ వివరాలను జిల్లా కలెక్టర్ చండూర్ ఆర్డీవో శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు.చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# జానకమ్మ చెరువులో గంగకు పూజలు చేసిన-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు

**నారాయణపురం,సెప్టెంబర్ 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జానకమ్మ చెర్వులో గంగకు పూజలు చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జానకమ్మ చెరువు నిండి అలుగు పోస్తున్న సందర్భంగా ఆనందం తో గంగకు పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డీసీసీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, సీనియర్ నాయకులు ఎండీ అక్బర్ అలీ డీసీసీ కార్యదర్శులు నోముల మాధవరెడ్డి, ఏపూరి సతీష్,, ఫిషరీష్ కమిటీ నాయకులు రాసమళ్ళ యాదయ్య, అంతటి స్వామి, బద్దం జంగయ్య, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో దెబ్బతిన్న పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- బిఆర్ఎస్ జిల్లా నాయకులు అందోజు శంకరాచారి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో కడపగండి, గంగమూల తండాలను సందర్శించి పత్తి పంటలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు. అకాల వర్షాలతో దెబ్బతిన్న పత్తి పంటల రైతులను తక్షణం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్రి నరసింహ, మాజీ సర్పంచులు దేవీలాల్, కట్టెల బిక్షపతి, రాజు నాయక్, శ్రీను నాయక్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు మారుపేరు ఓట్ చోర్,నామ్ చోర్,గద్దె చోర్,భ్రష్టచార్..

ప్రజాస్వామ్యం,రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ కు లేదు.

బీజెపి జిల్లా అధికార ప్రతినిధి మరిపెల్లి సత్యమ్ ..

జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): గొల్లపెల్లి:దేశ ప్రజల ఆదరాభిమానాలను పొందుతున్న కాంగ్రెస్ ను ఎదురుకోలేక బిజెపి అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని కేంద్రంలో ఏర్పడ్డ సర్కారుకు చట్టబద్ధత లేదని అధికార దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుందని ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా దొంగే దొంగ దొంగ అన్నట్లుగా ఉన్నాయని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. భారతదేశాన్ని 65 ఏళ్లు పాలించి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాల రాసిన పార్టీ కాంగ్రెస్ అని బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్ని వర్గాల కోసం పనిచేస్తే కాంగ్రెస్ కేవలం ముస్లింల కోసం మాత్రమే పనిచేసి వక్ఫ్ బోర్డు, మైనార్టీ చట్టం,370 ఆర్టికల్ లాంటివి తెచ్చిందని అన్నారు. ఇందిరాగాంధీ హాయంలో ఎమర్జెన్సీ విధించి 83 లక్షల హిందువులకు మాత్రమే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి హిందువుల జనాభా పెరుగుదలకు అడ్డు తగిలిందన్నారు. బీహార్లో జరుగుతున్న ఓటర్ల స్పెషల్ ఎంటెన్సీవ్ రివిజన్లో భాగంగా తొలగించిన ఓటర్లకు సంబంధించి ఎన్నికల కమిషన్ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన విషయం ఏఐసీసీ,పిసిసి అధ్యక్షులు గుర్తుంచుకోవాలని అన్నారు. మొదటి నుండి ఓట్ చోరీకి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని స్వాతంత్రం వచ్చాక ఓట్ చోరీకి పాల్పడి నెహ్రూ ప్రధాని అయ్యారని తరువాత ఇందిరాగాంధీ ఓటు చోరీకి పాల్పడి గెలిస్తే ఇట్టి విషయాన్ని అలహాబాద్ హైకోర్టులో సవాల్ చేయగా ఇందిరాగాంధీని అనర్హురాలిగా అలహాబాద్ హైకోర్టు ప్రకటిస్తే ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండా ఎమర్జెన్సీ విధించి గద్దెచోరీకి పాల్పడిందని అన్నారు. 1968 లో రాజీవ్ సోనియాల వివాహం జరుగగ 1983 వరకు సోనియా భారత పౌరసత్వం తీసుకోలేదని కానీ 1980లోనే ఓటర్ లిస్టులో పేరు నమోదు చేయించుకుని ఓటువేసి చోరీకి పాల్పడిందని అన్నారు. అనంతరం పి.వి నరసింహారావు ప్రధానమంత్రి అయ్యే క్రమంలో పార్లమెంట్ లో జరిగిన బలపరీక్షలో సంతలో పశువుల్లాగా ఇతర పార్టీల ఎంపీలను కొనుగోలు చేసి పార్లమెంటు సాక్షిగా డబ్బుల



సూట్ కేసులు మార్చుకొని ఓటు చోరీకి పాల్పడిందని అన్నారు. ఫిరోజ్ ఖాన్ ను పెళ్లి చేసుకొని సంతానం అయ్యాక కూడా గాంధీ పేరు వాడుకొని నామ్ చోరీకి పాల్పడిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని అలాంటప్పుడు బిజెపిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రతిసారి కుంభకోణాలకు పాల్పడిందని %ూ% అంటే ఆదర్శ్ %ద్% అంటే బోఫోర్స్ %జ% అంటే కోల్ ఇలా %ూ% టు %% కుంభకోణాలకు పాల్పడి దేశంలో అవినీతి పార్టీగా మిగిలిపోయింది అన్నారు. నరేంద్ర మోడీ గారి పదకొండున్నర ఏళ్ల పాలన కాలం స్వర్ణ యుగమని రాజ్యాంగానికి లోబడి ప్రజాస్వామ్య బద్ధంగా పాలిస్తూ దేశంలోని అన్ని వర్గాలను సమంగా చూస్తు ప్రపంచ దేశాలే నివ్వెర పోయేలా అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోవడం లేదన్నారు.సామాజిక న్యాయం అంటూనే కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణన పారదర్శకంగా లేదని తెలంగాణలో ఒక్క క్రిస్టియన్ కుటుంబం ఉన్నట్లు కూడా కులగణనలో లేకపోవడమే ఇందుకు నిదర్శమని అన్నారు.భారత పార్లమెంట్ కు జరిగిన ఎన్నికల్లో నెహ్రూ ఇంట్లో పనిమనిషిని పోటీకి దింపి అంబేద్కర్ ను ఓడించి అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అత్యధిక సార్లు సవరించి 1975లో ఎమర్జెన్సీ విధించి సామ్యవాదం, లౌకికవాదం అనే పదాలను బలవంతంగా చొప్పించి అంబేద్కర్ గారిని అవమానించి ఇప్పుడు భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని జై భీమ్ జై సంవిధాన్ అంటూ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ఊరూరా తిరగడం సిగ్గుచేటని అన్నారు.ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు చెవులమద్ది శేఖర్ సీనియర్ నాయకులు కట్ట మహేశ్,సింహాచలం సత్యనారాయణ, దూస ప్రశాంత్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు..



## జింకలవాడలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

బాలానగర్, సెప్టెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) : డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేయిస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకలవాడలో గురువారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, జిహెచ్ఎంసి ఏఈ రాధాకృష్ణ తో కలిసి స్థానిక వెల్ఫేర్ జింకలవాడ వాసులతో కలిసి సమస్యలపై పర్యటించారు. అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు కమ్యూనిటీ హాల్ యొక్క కాంపౌండ్ వాల్ శిథిలావస్థకు చేరింది అని, దానిని పునర్నించాలని, కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఉన్న ఏరియాలో సిసి రోడ్లు వేయించాలని, నూతన గేట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా బస్తీకి అనుకొని ఉన్న 150 గజాల స్థలంలో ఓపెన్ జిమ్ ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేటర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో బస్తీలో దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందని, నాల పరివాహక ప్రాంతం కాబట్టి నాలా ముంపు నుండి బస్తీ ముంపుకు గురి కాకుండా రిటర్నింగ్ వాల్ నీ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ పనులను కూడా అతి త్వరలో నిధులు మంజూరు చేయించుకొని పనులు ప్రారంభిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి పరిధిలోని వార్డ్ నెంబర్ 14 లో గల 120 వికర్ సెక్షన్ కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమస్యపై స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా రోడ్డు కొరకు రూ.12,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. గురువారం సిసి రోడ్డు నిర్మాణ పనులకు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్ , పాక్స్ చైర్మన్ గారిశే రాజు , పాక్స్ డైరెక్టర్ దప్పు నరేంద్ర ,ప్రసాద్, నాగరాజ్ యాదవ్, మోహన్ రావు, శివాజీ, పూర్ణచందర్ రావు, గోపాల్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.



## మద్యం మత్తులో రెండంతస్తుల బిల్డింగ్ పై నుండి పడి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు

చికిత్స పొందుతూ మృతి చెందిన నాగరాజు



బాలానగర్, సెప్టెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) : మద్యం మత్తులో తన వర్క్ షాప్ బిల్డింగ్ ఎక్కుతుండగా బ్యాలెన్స్ అవుట్ కావడంతో కిందపడి తీవ్ర గాయాలైన సంఘటన బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవజీవన్ నగర్ లో నివాసముండే పాతరపల్లి నాగరాజు (44) వృత్తి లేత్ మిషన్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా బుధవారం రాత్రి వైన్ షాప్ వద్ద మద్యం సేవించి మద్యం మత్తులో తన వర్క్ పైకి ఎక్కుతుండగా రెండు అంతస్తుల నుండి కాలుజారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న నాగరాజు కుమారుడు తన తండ్రి దగ్గరికి వెళ్లి దగ్గర్లో ఉన్న బిబిఆర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలోనే అతను మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటు చోరీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) : ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన ఓటు చోరీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా తీసుకున్న ఓట్ చోరీ కార్యక్రమానికి మద్దతుగా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గురువారం కూకట్ పల్లి లో విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశంలో జరిగిన ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓట్లు చోరీకి గురయ్యాయని ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. దేశంలో పాలకపక్షం వారికి అనుకూలంగా ఓట్లను తీసేయడం లేదా జాబితాలో ఎక్కించడం వంటి అవకతవకలకు పాల్పడుతోందని దీన్ని నిరోధించడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగుతోందన్నారు. విద్యార్థులు ఈ నిజాలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి రఘు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, సెప్టెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ చెరబండ రాజు నగర్ లో నూతన డ్రైనేజీ 8"ఇంచ్ లైన్ పనుల శంకుస్థాపనను బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొహమ్మద్ ఖాజా, దేవులపల్లి కృష్ణమూర్తి, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సంద్ర సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ సాగర్, సభ్యులు కె. యాదగిరి, పి. యాదగిరి, ఒడ్డెయ్యా, స్వామి, ప్రసాద్, సంగయ్య, చంద్రయ్య, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దీన్ దయాళ్ సేవలు స్ఫూర్తిదాయకం

**మాధవరం కాంతారావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) :** జన సంఘ్ మాజీ అధ్యక్షుడు భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు సేవ పక్షం నాయకులు జిల్లా కో కన్వీనర్ భూమా శివరంజని, జి.హరి ప్రసాద్, సేవపక్షం అసెంబ్లీ కన్వీనర్ జి.ఆర్. రమేష్ఆధ్వర్యంలో, మాజీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ముద్దాపురం కృష్ణ గౌడ్ అధ్యక్షతనలో గురువారం కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని ఫతే నగర్ డివిజన్ దీన్ దయాళ్ నగర్ నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథ కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరైయ్యి దీన్ దయాళ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కాంతారావు మాట్లాడుతూ ఏకాత్మ మానవతావాదాన్ని ప్రవచించి, సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికే ప్రభుత్వ పథకాల్లో తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ విధానాన్ని రూపొందించి, ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు అర్పిస్తూ వారి సేవలను ఈ సందర్భంగా కాంతారావు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ శ్రీకర్ రావు, నాయకులు పద్మయ్య, కంచి మహేందర్, యాదగిరి, మల్లేష్, రామ్ మోహన్, వినోద్, రమేష్, వినోద్ కుమార్ గౌడ్, సూరిబాబు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పీజేఆర్ నగర్ ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రూ. 2 కోట్ల అంచనావ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ (ప్రహరీ గోడ) నిర్మాణాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా స్లాబు నిర్మాణం పూర్తయిందని అన్నారు. ఇప్పుడు నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను కూడా నాణ్యతప్రమానాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు.



ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, జి.రవి, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, అగ్రవాసు, సిద్దయ్య, మహేష్, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కడారి''కి కన్నీటి వీడ్కోలు..గోపాల్ రావు పల్లెలో విషాదఛాయలు

- **నివాళులు అర్పించిన ప్రజాసంఘాల నాయకులు.**
- **ఎర్రబారిన గోపాలరావు పల్లె...వర్షాన్ని సైతం లెక్కచేయకుండా హాజరైన విప్లవాభిమానులు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) :** మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యులు కడారి సత్యనారాయణ రెడ్డి మరణంతో రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావు పల్లెలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కడారి సత్యనారాయణ రెడ్డి మృతదేహం గురువారం స్వగ్రామం చేరింది. పలు పార్టీల, ప్రజాసంఘాలు నాయకులు కడారి స్వగ్రామం లో గురువారం నివాళులు అర్పించారు. ప్రజా సంఘాల నాయకులు గాదె ఇన్నయ్య, విరసం కార్యదర్శి పాణి, అమరవీరుల బంధుమిత్రుల కమిటీ నాయకురాలు పద్మతో పాటు సిపిఐ, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు సత్యనారాయణ రెడ్డి కి నివాళులు అర్పించి ఆయన ప్రజల కోసం చేసిన త్యాగాన్ని కొనియాడారు. ప్రజా కళామండలి కళాకారుల విప్లవ పాటలు గోపాల్ రావు పల్లెలో మారుమోగాయి. ఈ సందర్భంగా గాదే ఇన్నయ్య తో పాటు పౌర హక్కుల సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేసిన హత్యాకాండ అని బూటకపు ఎన్కౌంటర్ లో సత్యనారాయణ రెడ్డిని చిత్రహింసలు చేసి కాల్చి చంపారని ఆరోపించారు. ముమ్మాటికి ఇది ప్రభుత్వం చేసిన హత్య అన్నారు. అంచలంచెలుగా ప్రజా పోరాటాలలో నాలుగు దశాబ్దాలుగా ప్రజా ఉద్యమాలలో పనిచేస్తూ మావోయిస్టు కేంద్ర పార్టీ స్థాయికి



ఎదిగారని అన్నారు. ద్రోహుల సమాచారంతో కామ్రేడ్ కడారి సత్యనారాయణరెడ్డి తోపాటు మరో కేంద్ర కమిటీ సభ్యులు రాజు ను చత్తీస్గఢ్ నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ సరిహద్దుల్లో బూటకపు ఎన్కౌంటర్ లో కాల్చి చంపారని ఆరోపించారు. విప్లవ అభిమను లు కడసారి కన్నీళ్ళతో జోహార్లు అర్పించారు. గ్రామస్తులు కడారి కి పూర్వం గ్రామంతో ఉన్న సంబంధాలను గుర్తుచేసుకుంది కంటతడి పెట్టారు. గోపాల్ రావు పల్లి గ్రామం ఎర్రజెండాలతో రెపరెపలాడింది. ప్రజా కళామండలి కళాకారులు విప్లవ గీతాలు ఆలాపించి కడారి కి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో భారత్ బచావో జాతీయ అధ్యక్షులు, ఇన్నయ్య, విరసం నాయకులు పాణి, అమరవీరుల బంధువిత్రుల కమిటీ నాయకురాలు పద్మ కుమారి భారీ సంఖ్య లో విప్లవ అభిమానులు పాల్గొన్నారు.

# జీఎస్టీ నుండి సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించినందుకు హర్షం వ్యక్తం ప్రజలు

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (క్రైమ్ మిర్రర్) :** నరేంద్ర మోడీ జీఎస్టీ పన్నులను తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించినందుకు కృతజ్ఞతాభావంతో కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని శాంతినగర్ తాంత్ర పాపారాయుడు సర్కిల్ లో వివిధ వ్యాపారస్తులు ప్రధాని మోడీ చిత్రపటానికి వ్యాపాలాభిషేకం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వ్యాపారస్తులకు కలిసి కార్యక్రమంలో పాల్గొని పాలాభిషేకం చేశారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ "భారత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న జీఎస్టీ పన్ను తగ్గింపు నిర్ణయం వ్యాపార వర్గాలకి, ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారులు మరియు సామాన్య ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించిందని" అన్నారు. అలాగే, "ప్రధాని ఆర్థిక సంస్కరణలు దేశ అభివృద్ధి దిశగా దోహదపడుతున్నాయి. వ్యాపారులకు అనుకూల వాతావరణం సృష్టించడంలో మోడీ చూపుతున్న దూరదృష్టి అభినందనీయమైనది. ఈ నిర్ణయంతో వ్యాపారులు మరింత ఉత్సాహంతో ముందుకు సాగగలుగుతారు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారస్తులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## బిజెపి జిల్లా నాయకులు గూడూరు ఇంద్రసేనారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపూరం, సెప్టెంబర్ 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా: సంస్థాన్ నారాయణపూంం మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు గూడూరు ఇంద్రసేనారెడ్డి తల్లి బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ రెడ్డి నాయనమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నాయకులు డా గంగిడి మనోహర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ , ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్ , కార్యదర్శి నర్రి లక్ష్మీనరసింహ, నాయకులు గంజి సునీల్,పందుల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు చికెన్ మటన్ విక్రయాలు జరపవద్దు...

**దేవరకొండ మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్...**




**దేవరకొండ టౌన్ సెప్టెంబర్ 25 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పురపాలక నందు కమిషనర్ వై సుదర్శన్ ఆదేశాల మేరకు దేవరకొండ మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ అధ్యక్షతన పట్టణంలోని చికెన్ మరియు మటన్ వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా చికెన్ మటన్ మరియు ఇతర నాన్ వెజ్ విక్రయాలు జరపవద్దని ఆదేశించారు. ఎవరైనా చికెన్ మటన్ విక్రయాలు జరిపినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు వ్యాపార లైసెన్స్ తీసుకోవాలని అదేవిధంగా పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఇట్టి సమావేశంలో ఎన్విరాంన్మెంట్ ఇంజనీర్ సక్కు, జవాన్లు శరత్, వెంకటయ్య, రాములు, సురేష్ మరియు చికెన్ మటన్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

## ప్రగతి రిసార్ట్లో బతుకమ్మ సంబరాలు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి పరిధి లో పొదటూర్ ప్రగతి రిసార్ట్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సందర్భంగా మహిళలు ఉద్యోగులు రకరకాల పూలతో బతుకమ్మ ను పేర్చి బతుకమ్మ ఆడారు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిస్తామని మహిళలు తెలియజేశారు.

# పండిత్ దీన్ దయాళ్ జీవితాన్ని, నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** నియోజకవర్గ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు బిజెపి క్వాటర్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, రంగారెడ్డి జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహా రెడ్డి హాజరై పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ చెట్ల మొక్కలను నాటి హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం మన దేశానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు, సమాజంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలన్న దీన్ దయాల్ దృష్టి కోణం నేడు మరింత అవసరమని ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు యువతలో పెంపొందించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ సేవా కార్యక్రమాల ద్వారా ఈ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు బిక్షపతి చారి, బిజెపి ప్రధాన కార్యదర్శి సిద్దాల శ్రీనివాస్, కసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చ నాయకులు సూల ప్రభాకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సోమేశ్వర్, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు కరుణానిధి, రవి నాయక్, మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి, గౌరీ శంకర్, కీసర హరినాథ్ రెడ్డి, చెవ్వ శ్రావణ్ కుమార్, భీమ్ రాజ్, నీలా రవి నాయక్, కాశీరాం, జగన్, కృష్ణ, సుధాకర్, రమేష్, సత్తన్న, వెంకటేష్, వేణుగోపాల్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ ముదిరాజ్, అమర్నాథ్ రెడ్డి, మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, మహిళా మోర్చా నాయకురాలు హైందవి రెడ్డి, లత శ్రీ, మల్లేష్, రఘు, వికీసాగర్, మల్లికార్జున్, శశి, ఆనంద్, నరసింహ, ప్రసాద్, నిఖిల్, భరత్, జెడి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు..

**నివాళులు అర్పించిన కొందుర్గు బిజెపి శ్రేణులు..**



**క్రైమ్ మిర్రర్ :కొందుర్గు** పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో సేవా పక్వాడ్ మండల కన్వీనర్ కొమరబండ శ్రీశైలం ఆధ్వర్యంలో మొక్కలు నాటి, అనంతరం పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఏకాత్మతా మానవతా, అంత్యోదయ సిద్ధాంతాలను విరివిగా ప్రచారం చేసిన మహనీయుడు దీన్ దయాల్ ఉపాధ్యాయ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాధించే దిశగా కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఆయన జన్మదినం సందర్భంగా కార్యకర్తలందరూ మొక్కలు నాటి నివాళులు అర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు మంగన్న గారి బలవంత్ రెడ్డి, ఇస్నాతి శ్రీనివాస్, సుధాకర్ అప్ప, లష్కర్ నాయక్, మిద్దె గణేష్, అనిల్ కుమార్ గౌడ్, రంగన్న గౌడ్, నవాది రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కార్తీక్ యాదవ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ చారి, ఎర్ర రవి, రాజు నాయక్, బూత్ అధ్యక్షులు నర్సింలు, లక్ష్మయ్య, గాలి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ డాక్టర్ బి ప్రకాశ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** పదోన్నతి పొంది నూతనంగా జగిత్యాల జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారిగా బాధ్యత లు స్వీకరించిన డాక్టర్ బి ప్రకాశ్ ను జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి.ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.జిల్లా పశువైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలకు సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన డాక్టర్ కే వేణుగోపాల్ రావుకు జిల్లా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు వీడ్కోలు చెబుతూ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్,ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డాక్టర్ జి అశోక్,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డి హిమజ, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ ఎస్ రాకేష్, మరియు జిల్లా జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి నరేష్ మరియు జిల్లాలోని వివిధ మండలాల పశు వైద్యాధికారులు డాక్టర్ సంతోష్, డాక్టర్ రవీందర్,డాక్టర్ తిరుపతి, డాక్టర్ దివ్యశ్రీ,డాక్టర్ వేణుగోపాల్,డాక్టర్ మనోజ్ పాల్గొన్నారు.

